Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 305 విశాఖపట్నం, 24 సెప్టెంబరు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన శాంతి హోమం



లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది.

శాంతి హోమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టీటీడీ ఈవో శ్రీ జె శ్యా మలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారు. ఈ శాంతి హోమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం మరియు నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను మరియు అపోహలను పక్కన పెట్టవచ్చు అన్నారు.

అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ, యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభ ప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు

(మిగతా 2లో)

## 100 ఎకరాల్లో అంతర్జాతీయ న్యాయ కళాశాల: చంద్రబాబు



అమరావతి: కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయశాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రివర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్టు ద్వారా 100 ఎకరాల్లో న్యాయకళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకుముందు మైనారిటీ సంక్షేమ శాఖపై ఏపీ సీఎం

(మిగతా 2లో)

## హామీల అమలుతో ప్రజలకు చేరువ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల మేనిఫెస్టో అంటే తమకు పవిత్ర గ్రంథమని, హామీ ఇచ్చిన ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. మేనిఫెస్టోలో ప్రస్తావించిన కోట్ల రూపాయలు విలువైన హామీలను కూటమి నెరవేర్చ లేదని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో దుష్ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మెజారిటీ హామీలను నెరవేర్చి ప్రజలకు చేరువయ్యామని వివరించారు. మధురవాడ మిథిలాపురి లే అవుట్ లోని రమ్యా ఫంక్షన్ హాల్ లో సోమవారం

(మిగతా 2లో)

## సఫాయిమిత్ర సురక్షా శిబిరాన్ని ప్రారంభించిన దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరాన్ని పరిశుభ్ర నగరంగా నిత్యం తీర్చిదిద్దడంలో ముఖ్య భూమికను పోషిస్తున్న జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా సఫాయిమిత్ర సురక్షా శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జోన్ 4 లో గల కొబ్బరి తోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో స్వచ్ఛత హీ సేవా - 2024 కార్యక్రమాలలో భాగంగా "సఫాయిమిత్ర సురక్షా శివిర్స్" పేరున నిర్వహిస్తున్న సఫాయిమిత్ర ఆరోగ్య శిబిరాన్ని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ రూపొందించిన స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు విశాఖ నగరంలో జీవీఎంసీ నిర్వహిస్తోందని, అందులో భాగంగా పారిశుధ్య కార్మికులకు, సఫాయి కర్మచారీలకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తమై సఫాయిమిత్ర సురక్షా శిబిరాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. పారిశుధ్య కార్మికులందరూ ఈ సురక్షా శిబిరాలలో ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని, నిత్యం పారిశుద్ధ్య పనులలో నిమగ్నమై ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వాలని పారిశుద్ధ్య కార్మికులకు శాసనసభ్యులు సూచించారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో నిరంతరం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ నగరాన్ని అందంగా తీర్చించడంలో పారిశుద్ధ్య కార్మికులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని వారి ఆరోగ్యం పట్ల అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు జరిగేటట్లు చర్యలు చేపట్టామని, వారి సంరక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా జీవీఎంసీ చేపట్టిందని పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి కర్మచారీలు విధుల నిర్వహణ మాత్రమే కాకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పారిశుద్ధ్య

(మిగతా 2లో)

## టిటిడి కోసం తప్పుగా మాట్లాడితే పుట్టగతులు ఉండవు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచవ్యాప్తంగా అతి పవిత్రంగా కొలిచే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి విషయంలో తప్పుడుగా మాట్లాడే వారు ఎవరికైనా పుట్టగతులు ఉండవని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. లడ్డు విషయంలో కూడా కల్తీ చేశారంటే ఒక్కసారి ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. తిరుపతి ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. యస్ రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించికొని, వివిధ శాఖలు స్టాల్స్ ను పరిశీలించి, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం చరిత్రలో అత్యధిక మెజారిటీ ఇచ్చారని, ఆ మెజారిటీ ఒక బాధ్యతగా భావించి, పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కష్టపడతానని అన్నారు. ఆ మెజారిటీ మరింత బాధ్యతను పెంచిందని ప్రజలందరూ ఆశయాలకు అనుగుణంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డి, కేసుల మాఫీ కోసం ఢిల్లి వెళ్ళేవారని విమర్శించారు.

పర్దాలు చాటిన ముఖ్యమంత్రి పర్యటన ఉండేదని, కానీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి ఒక సామాన్య వ్యక్తులా వెళుతున్నారని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రమంతా ఒక్కరోజే అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు జరిపి రికార్డు సృష్టించారన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కొద్దిరోజుల్లోనే నిరుద్యోగ సమస్య తీరబోతుందని, మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గంజాయి, సారా, మద్యం, ఇసుక విషయంలో ఏ ఒక్కరు తప్పు చేసిన, నాయకులు ఫోన్ చేసిన పోలీసులు స్పందించొద్దు అని ఘాటుగా చెప్పారు. చిన్నపిల్లలు గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారని, తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. పేట

(మిగతా 2లో)

## విశాఖ విజన్ - 2029 ప్రణాళికను రూపొందించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వర్ణాంధ్ర విజన్ 2047 యాక్షన్ ప్లాన్ లో భాగంగా రానున్న ఐదేళ్లలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా లోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని అమలు చేయడానికి నూతన ఆలోచనలతో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ కు రూపకల్పన చేయాలని సూచించారు.

సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047, విశాఖ విజన్ 2029లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ - 2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకొని, వాటి లక్ష్య సాధనకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు. జిల్లా విజన్ ప్రణాళికలో సర్వీస్, ఎకనామిక్, ప్రైమరీ సెక్టార్లపై దృష్టి సారించాలని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయ - అనుబంధ రంగాల్లో పురోగతి ఉండేలా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. రూరల్ డెవలప్మెంట్, నైపుణ్యాభివృద్ధి, ప్లానింగ్ తదితర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. విశాఖ విజన్ 2029 రూపకల్పనలో జిల్లా ఆర్థికాభివృద్ధి తో పాటు ప్రతి ఏటా 15 శాతం తలసరి ఆదాయం పెంచేలా శాఖ లన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు.కొన్ని శాఖల్లో 20నుంచి 25 శాతం వరకు, మరికొన్ని శాఖల్లో 15 కంటే తక్కువ వృద్ధి ఉన్నప్పటికీ సగటున 15 శాతం వృద్ధి ఉండేలా ముందస్తు ప్రణాళికలు రచించి, గురువారం నాటికి విజన్ ను సిద్ధం చేయాలని

(మిగతా 2లో)

## సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ లో బ్రహ్మ కుమారీస్ జాతీయ మీడియా సదస్సు విజయ వంతం కావాలి



### బ్రహ్మ కుమారీస్ సంస్థ సేవలు అమోఘం విశాఖ సమాచారమ్ ఎడిటర్ వీరభద్ర రావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బ్రహ్మకుమారి సంస్థ అందిస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అని విశాఖ సమాచారమ్ దిన పత్రిక ఎడిటర్ వీరభద్ర రావు ప్రశంసించారు. హెచ్ బీ కాలనీ లో గల బ్రహ్మ కుమారీస్ సంస్థ కార్యాలయంలో విశాఖ పట్నం మీడియా వింగ్ సర్వీస్ ఆధ్వర్యంలో అదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి అని కోరారు. జర్నలిస్టులు జీవన శైలి కుటుంబ సభ్యులు గమనిస్తున్నారు అని గుర్తు చేశారు. మౌంట్ అబు యాత్ర ద్వారా జర్నలిస్టులు లో స్థిమితం వస్తుంది అన్నారు. జాతీయ మీడియా సదస్సుకు దేశం నలుమూలలా నుంచి వచ్చే జర్నలిస్టులు పరిచయంతో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు అన్నారు. మీడియా లేని సమాజం ఊహించుకోలేం అన్నారు. బ్రహ్మ కుమారీ ఎస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరీఐ మాట్లాడుతూ, ప్రపంచాన్ని అదృశ్య శక్తి నడిపిస్తుంది అన్నారు. సుప్రీం పవర్ ఏమిటో అన్వేషించాలి అన్నారు. ప్రజల్లో అశాంతి పెరిగిపోతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 26 నుంచి రాజస్థాన్ మౌంట్ అబూ లో జరిగే జాతీయ మీడియా సదస్సు ను విశాఖ జర్నలిస్టులు జయప్రదం చేయాలి అని కోరారు. పలు అంశాలు మీద అక్కడ పలు సెషన్లు జరుగుతాయి అన్నారు. విశాఖ పట్నం జర్నలిస్టులు ఈ సదస్సు విజయ వంతం చేయాలి అని కోరారు. తాను కూడా బ్రహ్మ కుమారీస్ సంస్థ బోధనలు అనుసరిస్తున్నాను అన్నారు. జర్నలిస్టుల యాత్ర విజయ వంతం అవ్వాలి అని ఆశాభావం వ్యక్తంచేశారు. బ్రహ్మ కుమారీస్ కేంద్రాలు ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లుతున్నాయి అని ప్రశంసించారు. అంతకు ముందు ఆయన మౌంట్ అబు యాత్రకు ఫ్లాగ్ ఆఫ్ చేశారు.

బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాల్లో అశాంతి పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రహ్మ కుమారిస్స సంస్థ బోధనలు అనుసరణీయం అన్నారు.

అనంతరం నిర్వాహకులు అతిథులను శాలువ జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. అలాగే, జర్నలిస్టుల దినోత్సవం వేడుకలు జరిగాయి.

రాజస్థాన్‌లో గల మౌంట్ అబూలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ ముఖ్య కేంద్రంలో జాతీయ మీడియా సదస్సు జరుగుతుందని బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రతినిధి రామేశ్వరి తెలిపారు. ఆమె ఆదివారం జరిగిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల 26 నుండి 30 వరకు జరగబోయే జాతీయ మీడియా సదస్సుకు విశాఖ జర్నలిస్టులు 42 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు ఆమె గుర్తు చేశారు. సదస్సులో దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ వంటి అంశాలు మీద అవగాహన కల్పిస్తారని తెలిపారు. విశాఖలో గల ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ చానల్స్ మీడియా ప్రతినిధులను తీసుకు వెళ్తున్నా మన్నారు. మానసిక, శారీరక దృఢత్వం కోసం సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. ఈ సదస్సులో రాజయోగ ధ్యానం, తదితర క్లాసులు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 27 న ఆరోగ్యకర - సంతోష కర సమాజం ఆధ్యాత్మిక సాధికారత - మీడియా పాత్ర అంశం మీద జాతీయ సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28 న పాజిటివ్, నెగెటివ్ డ్యీమెన్షన్ ఆఫ్ సోషల్ మీడియా అంశం మీద ప్లీనరీ సెషన్ వుంటుందన్నారు. న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులకు పలు అంశాలు మీద సేషన్లు , వర్క్ షాపులు వుంటాయని తెలిపారు ఆధ్యాత్మిక ఉన్నతితో పాటు, క్రమశిక్షణ తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సెప్టెంబర్ 24 న విజయ నగరంలో మీడియా ప్రతినిధుల బృందం రైలులో రాజస్థాన్ బయలు దేరుతారని తెలిపారు. జర్నలిస్టులకు సెప్టెంబర్ 29 న అక్కడ పలు ప్రాంతాలకు సైట్ సీయింగ్ కూడా వుంటుందన్నారు. ప్రపంచ వింతల్లో ఒకటయిన బిల్వాడి దేవాలయం, ఆసియాలోనే అతి పెద్ద సోలార్ ప్లాంట్, శివుడు అవతరణ భూమి సందర్శనం వుంటుంది అన్నారు. సదస్సులో పాల్గొనే జర్నలిస్టులకు సర్టిఫికెట్ లు అందజేస్తాం అన్నారు. బ్రహ్మ చేత తపస్సు చేయించిన రాజస్థాన్ మౌంట్ అబూ పరమ శివుని ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. ఆధ్యాత్మిక భావాలు వుండే వారు అందరూ శివుడిని ఆరాధించాలి అని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం బ్రహ్మకుమారీ సంస్థ పేరు గాంచిందన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 142 దేశాల్లో ఆధ్యాత్మిక ప్రచారం చేస్తున్నారన్నారు. అక్టోబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు, టీడీపీ నేత దాడి సత్యనారాయణ వంటి ప్రముఖులు పాల్గొంటారు అని తెలిపారు. జాతీయ సదస్సులో పలు రిలాక్స్ విధానాలు బోధిస్తారు అన్నారు. మౌంట్ అబూ పరమ పవిత్ర పుణ్య క్షేత్రం అన్నారు.

మీడియా సమావేశంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు బాబ్జీ, సునీత, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరియ సేవలో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంప్రదించుటకు ఫోన్ నెంబర్ 85558- 57990కు సంప్రదించాలని బ్రహ్మకుమారి రామేశ్వరి కోరారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 24-09-2024

# హరే కృష్ణ అంటే ఏంటి?

మనం తరుచూ భగవంతుడియొక్క ఈ నామాన్ని వింటూ ఉంటాం. హరే కృష్ణ అంటే కేవలం ఎదో ఒక మతం వాళ్ళకో, ఒక సంస్థకో, కొంతమంది భక్తులకో సంబంధించినది కాదు. కలియుగంలో సమస్త మానవాళిని ఉద్ధరించేసే భగవానుడియొక్క దివ్య మంత్రం.

ఇద్దరు భక్తులు కలిసినపుడు ఒకరినొకరు 'హరే కృష్ణ' అంటూ పిలుచుకుంటూ ఉండటం సాధారణంగా చూస్తూ ఉంటాం. అసలు హరే కృష్ణ అంటే ఏంటో ఒకసారి చూద్దాం.

'హరి' అంటే తేలికైన అర్ధం ఏంటంటే ఎటువంటి పాపములనైనా, ఎటువంటి దోషములనైనా హరించగలిగినవాడు, 'కృష్ణ' అంటే భగవంతుడు, సర్వ జగన్నియామకుడు. 'క్రిష్' అంటే అనిర్వచనీయమైన ఆనందం (మోక్షం), అటువంటి మోక్షాన్ని ప్రసాదింప గలవాడు కాబట్టి ఆయన్ని 'కృష్ణ' అంటారు.

సృష్టిలో కొన్ని పాపాలకు ప్రాయశ్చిత్త కర్మలు ఉన్నాయి. కానీ 'పంచమహా పాతకాలు' అంటే బ్రాహ్మణ హత్య, బంగారం దొంగతనం చెయ్యటం, మందు తాగడంలాంటి మహా పాతకాలులాంటి వాటికి ప్రాయశ్చిత్త కర్మలు లేవు.

యోగి అయినా, జ్ఞాని అయినా, ఎంతటి గొప్పవారైనా ఆ ప్రారబ్ధ కర్మలు మాత్రం అనుభవించవలసిందే.

సృష్టిమొత్తం మీద అలా పోగొట్టగల నామం ఏదైనా ఉంది అంటే అది కేవలం 'కృష్ణ' నామం మాత్రమే, కృష్ణ కథలు మాత్రమే! అందుకే ప్రత్యేకంగా భాగవతాన్ని తీసుకొనివచ్చారు వ్యాసులవారు.

కలియుగంలో కేవలం 'భాగవతం' చదివినంత మాత్రాన, విన్నంత మాత్రాన, కృష్ణ నామం స్మరించినంత మాత్రాన పంచ మహాపాతకాలే కాదు సమస్త పాపరాశి ధ్వంసమై కృష్ణలోకమైన మోక్షాన్ని చేరుకుంటారు.

చాలామంది భక్తులు రోజుకి కొన్ని వేలసార్లు కృష్ణ నామం పారాయణం చేస్తూ ఉంటారు. జననమరణ చక్రం అనే సంసార సముద్రంలో నావ వంటిది 'హరే కృష్ణ' నామం.

"కోట్లజన్మల తర్వాత ఏ ఒక్కడో మాయాపూరితమైన జగత్తుని వదిలి నన్నే స్మరించుకుంటూ నాకు దాసుడవుతున్నాడు. అటువంటి వాడియొక్క యోగక్షేమాలు నేనే వహిస్తున్నాను" అని భగవద్గీతలో(7.19) కృష్ణుడు మనకి అభయం ఇచ్చారు.

అలా ఆ పరాత్పరుడియొక్క 'హరేకృష్ణ' నామాన్ని ప్రతిరోజు స్మరించుకోవడం మన జన్మజన్మాంతరంగా కలిగిన అదృష్టం.

అందునా వాట్సాప్, ఫేస్బుక్ లాంటి 'సోషల్ మీడియా' ద్వారా ఆధ్యాత్మిక గ్రూపులలో ప్రతిరోజూ కృష్ణ నామాన్ని స్మరించుకోవటం, కృష్ణుని చిత్రపటాలని చూడటం కూడా ఆధ్యాత్మికతలో, భక్తిలో ఒక భాగమే. ప్రతిరోజు క్రింద ఉన్న కృష్ణ మంత్రాన్ని స్మరించుకోవడం ఉత్తమం.

హరే కృష్ణ హరే కృష్ణ
కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ
రామ రామ హరే హరే.

# ప్రజల అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వ పాలన



పార్వతీపురం మన్యం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్): ప్రజల అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాచిపెంట మండలం పాంచాలి గ్రామంలో మంత్రి సంధ్యారాణి సోమవారం పాల్గొన్నారు. గ్రామస్తులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించడం అది ఒక చంద్రబాబు నాయుడుకు సాధ్యమని ఆమె అన్నారు. 35 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. "ఇది మంచి ప్రభుత్వం మంచి మనసున్న ప్రభుత్వం"అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని ప్రజల చేత మెప్పు పొందిందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని 16,437ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల చేసారని, అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 కు పెంచారని ఆమె వివరించారు. లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ లను పునః ప్రారంభించారని, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని మంత్రి తెలిపారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని 3 నెలల్లోనే రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు.

గత 5 ఏళ్ళలో యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పార్వతీపురం మన్యం జిల్లాలో 850 మంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి 470 మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన కూటమి ప్రభుత్వానిదే అని మంత్రి అన్నారు.

విజయవాడ వరద బాధితుల కోసం పాంచాలి హై స్కూల్ విద్యార్థులు రూ.7 వేలు మంత్రి సంధ్యారాణికి అందించారు. విద్యార్థులను మంత్రి అభినందించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు జిల్లా అటవీ అధికారి జీపీ ప్రసూన, స్థానిక అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలకు ఆద్యుడు జగన్ - కొణతాల వెంకటరావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):తిరుమల తిరుపతి దేవస్థానం వైసిపి పాలకమండలి గత ఐదు సంవత్సరాలలో భక్తులను ఎంత వంచన చేయాలో అంత చేశారని, ఆర్జితసేవలు రేట్లు, గదులు రేట్లు, లడ్డు రేట్లు విపరీతంగా పెంచిన సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి లు భక్తులు ప్రసాదంగా స్వీకరించే లడ్డులో నెయ్యి విషయంలో ఎందుకు చర్యలు తీసుకోలేదు జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డిని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ప్రధాన మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖలు రాసి బిజెపిని బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు కనబడుతుందని, బోర్డు సభ్యులుగా ఎక్కువ మంది బిజెపి వారే ఉన్నారని, చేసిన నేరాన్ని బీజేపీపై నెట్టు వేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి హోదాలో జగన్ రెడ్డి ఇచ్చిన వివరణ, చేస్తున్న వాదన పేలవంగా ఉందని, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేని చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీస్తుండడంతో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని తెర మీదకి తెచ్చారని అనే ఆయన వాదన డైవర్షన్ పాలిటిక్స్ కి నిదర్శనమని వెంకటరావు అన్నారు. 2018 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తిరుమలలో వెంకటేశ్వర స్వామి నగలు పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని, తిరుమల పోటులో నేలమాగినిలో స్వామి వారి నిధులను దోచుకున్నారని, విజయసాయిరెడ్డి రమణ దీక్షితులు చేత విస్తృత ప్రచారం చేసి తీవ్ర ఆరోపణ చేసిన విషయం మరిచిపోయి జగన్ రెడ్డి అబద్దాలతో కాలం గడుపుతున్నారని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో 5 సంవత్సరాల్లో జరిగిన అవినీతి అక్రమాలపై సుబ్బారెడ్డి కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డిలపై చేసిన నిర్ణయాలపై విచారణ చేసి కఠినంగా చట్టప్రకారం శిక్షలు పడినప్పుడే హిందువుల మనోభావాలు కాపాడినవారం అవుతామని వెంకటరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన డైట్ విద్యార్థులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 14, 15 తేదీల్లో అమలాపురంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (అటానమస్) కళాశాల విద్యార్థులు. ఎ వినయ్ కుమార్ థర్డ్ ఈఈఈ. 90 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగ పీ. దినేష్ ఫస్ట్ ఇయర్ బీటెక్ 93 కేజీ. ల విభాగంలో గోల్డ్ మెడల్ అండ్ సిల్వర్ మెడల్ సాధించినట్లు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బీసీ హెచ్ శ్రీనివాసరావు తెలిపారు. పై పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ , ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, డీన్ అకాడమిక్ కే కృష్ణనాగు మరియు కళాశాల అధ్యాపక. అధ్యాపక.కేతర సిబ్బంది హర్షం తెలిపారు.

# చిరుద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అధికారులు రాజకీయ వత్తిళ్ళకు తలొగ్గి చిరుద్యోగులను తొలగించడం తక్షణం ఆపాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసి భాధితులకు అండగా మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు జిల్లా అధికారులు పచ్చ చొక్కాలు వేసుకుని అధికార పక్షానికి వంతపాడటం మానుకోవాలి - లేకుంటే పోరాటం వుధృతం చేస్తాం - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు గ్రామాల్లో గల చిరుద్యోగులైన విఓఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలను నిర్ధాఖ్యంగా తొలగించి వారి కుటుంబాలు వీధిని పడేలా చేయడం దారుణం - మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రాంగం ఈ అక్రమ తొలగింపు చర్యలను తక్షణం అడ్డుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు, బాధితులతో కలిసి వినతిపత్రం అందచేసిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు.

పార్వతీపురం అర్బన్: పార్వతిపురం నియోజకవర్గ కేంద్రంలో గల కలెక్టర్ కార్యాలయంలో నేడు నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పార్వతీపురం మండలం ప్రజా ప్రతినిదులు, నాయకులు, బాధితులతో కలిసి పాల్గొని నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలలో చిరుద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ విఓఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలను వేధిస్తూ వారిని అక్రమంగా తొలగించేందుకు అధికారులు సహితం సహకరించడం చాలా బాధాకరమైన విషయం అని తెలుపుతూ తక్షణం ఈ అక్రమ తొలగింపు చర్యలను ఆపాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు అందచేయడం జరిగినది. ఈ చర్యలను ఇక్కడితో ఆపకుంటే భవిష్యత్లో జరగబోయే పరిణామాలకు అధికారులు కారకులు కాకూడదు అని జిల్లా కలెక్టర్ కి మాజీ ఎంఎల్ఏ తెలియచేస్తూ భాదితులు తరుపున పోరాటానికి సహితం వెనుకాడబోమని ఆయన తెలుపుతూ బాధితులకు అండగా నిలవడం జరిగింది.

అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంతో మన్యం జిల్లాలో రెడ్ బుక్ పాలన కొనసాగుతుందని అందుకు జిల్లా యంత్రాంగం కూడా పచ్చ చొక్కాలు వేసుకొని వారికి వత్తాసు పలకడం నిజంగా దౌర్భాగ్యం అని తెలిపారు. గతంలో ఎన్నడు జరగని విధంగా ఈకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి చిరు ఉద్యోగులపై వేధింపులు తీవ్రం కావడంతో పాటు వివిధ గ్రామాల్లో గల వివోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లను, అంగన్వాడి కార్యకర్తలను రాజకీయంగా వేధించడమే కాకుండా వారిని అక్రమంగా తొలగించేందుకు కుట్రలు పన్నడం, వాటికి అధికారి యంత్రాంగం కూడా వత్తాసు పలకడం దారుణమన్నారు. ఎక్కడైనా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పథకాలు అమలు చేసి వాటిని సరిగా ప్రజలకు అందించడం లేదు అన్న అంశాన్ని పరిగణలోకి తీసుకొని ఆయా చిరుధ్యోగులపై క్రమశిక్షణ చర్యలు లేదా మర ఇతర చర్యలు తీసుకోవడం పరిపాటిగా వస్తుందని అయితే నేడు కూటమి ప్రభుత్వంలో 18ఏళ్లు నిండిన మహిళలకు 1500 రూపాయలు ఇస్తానని చెప్పి ఆ పథకాన్ని అమలు చేయలేదు సరికదా వెలుగు వి ఓ ఎల్ లను అక్రమంగా తొలగించడానికి, అలానే ఇప్పుడు ఎలాంటి ఉపాధి హామీ పనులు జరగకపోయినా ఫీల్డ్ అసిస్టెంట్లను అక్రమంగా తొలగించడానికి, అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా చదువుతున్న ప్రతి విద్యార్థికి కూడా 15000 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకపోగా అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలను బెదిరించడం లేదా ఆ కేంద్రాలను రాజకీయ దురుద్దేశంతో మార్పు చేయడానికి చూడడం వంటి అనేక ఘటనలు మన పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు పార్వతిపురం నియోజకవర్గంలో చోటు చేసుకోవడం వాటికి అధికార యంత్రాంగం వత్తాసు పలకడం చాలా దారుణంగా పరిగణిస్తూ నేడు జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్యలపై గ్రీవెన్స్ అందజేసి తక్షణం బాదితూలకు న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగిందని, ఇప్పటికైనా ఈ చర్యలు ఈక్కడతో ఆపకుంటే భవిష్యత్తులో పోరాటాలు ఉదృతం చేయడానికి వెనుకంజ వెయ్యబోమని ఈ సందర్భంగా మీడియా ద్వారా తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, సర్పంచ్లు గండి శంకర్రావు, బడే శ్రీరంజన్, మడక విశ్వనాథం, వై తిరుపతి రావు, పండు, పెండ రమణ, సవరాపు రాజారావు జి సతీష్, యంకన్న, రంభా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బడే రామారావు, వై రమణమూర్తి, నాయకులు మజ్జి శేఖర్, తొడబండి రవి, దుర్గ, వి ఓ ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేబర్ కోడ్లను రద్దు చేయాలి... సిఐటియు



పరవాడ, (విశాఖ సమాచారమ్): కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని 44 కార్మిక చట్టాల్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కార్మిక సంఘాల ఐక్యవేదిక కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా పరవాడ ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేడు కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక హక్కులను రక్షించాలని నాలుగు లేబర్ కోర్టులో రద్దు చేయాలని డిమాండ్తో తో బ్లాక్ డే దేశవ్యాప్తంగా నేడు కార్మిక వర్గం యావత్తు ఐక్యంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్ టి పి సి వద్ద ధర్నా కార్యక్రమం జరుగుతోందని తెలియజేశారు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులైన అంబానీ అధాని పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా పాలన సాగిస్తూ కార్మిక వర్గానికి వారి హక్కులను కాలరాసే విధంగా చట్టాలు మార్పులు చేయడం సహించరాని చర్య అనితెలియజేశారు. అనేక ప్రాణత్యాగాలు పోరాటాలు నిర్వహించి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని ఈ దేశంలో మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని దేశ కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేస్తూ కారు చౌకగా పెట్టుబడిదారులకే కట్టబెట్టే చర్యలను కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా అమలుకుతుందని తీవ్రంగా విమర్శిస్తూ నేడు అసంఘటతరంగా కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించడంతో పాటు ఇతర కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేసి వారికి హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు . కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై ఆర్థికపరమైన భారాలు విపరీతంగా మోపబడ్డాయని పారిశ్రామికవేత్తలకు రాయితీలు కల్పిస్తూ ప్రజల పై దారాలు వెయ్యడాన్ని తీవ్రంగా ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి గోవిందరాజు, వెంకట్రావు, పీపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పరిసరాల పరిశుభ్రతతో ప్రజలను ఆరోగ్యంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన హీరోలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల కోసం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరదల్లో నీటిలో ఉంటూ ప్రజలు అంటురోగాల బారిన పడకుండా పనిచేసిన జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది సేవలను ప్రశంసించారు. పరిశుభ్రత అనేది జీవన సరళి కావాలని, ఆరోగ్యకరమైన సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం తమ ప్రభుత్వానికి రెండు కళ్లగా అభివర్ణించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు, కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పోలికలు

దుర్యోధనుడు & రాహుల్ గాంధీ ... ఇద్దరికీ టేలెంట్ లేదు. అయినా కూడా, వంశపారంపర్యంగా అధికారాన్ని చేజిక్కించుకున్నారు.

భీష్మ & అద్వానీ .... ఇద్దరికీ కిరీటం దక్కలేదు. గౌరవం దక్కింది.

కానీ జీవిత చరమాంకంలో నిస్సహాయులుగా మిగిలి పోయారు.

అర్జునుడు & నరేంద్ర మోదీ ... ఇద్దరూ నైపుణ్యం కలిగి, ధర్మం పక్క నిలబడటం వల్ల, అందలమెక్కినవారే.... కానీ ధర్మాన్ని పాటించడమెంత కష్టతరమో జ్ఞానోదయమయింది ఇద్దరికీ.

కర్ణ & మన్మోహన్ సింగ్ .... ఇద్దరూ తెలివైన వాళ్లే. కానీ, అధర్మం వైపు వుండటం వల్ల అధికారన్నెటప్పుడూ అనుభవించకపోయారు.

అభిమన్యుడు & కేజ్రివాల్ .... ఇద్దరూ యుద్దానికి కొత్తవారే.

శత్రువులు పన్నిన చక్రవ్యూహంనుండి బయటపడలేకపోయారు.

శకుని & దిగ్విజయ్ సింగ్ ... ధర్మాధర్మాలను తుంగలోకినెట్టి, అడ్డదారుల్లోనైనా సరే, తమ లీడర్స్ ని అధికారంలో చూడాలనుకున్నవారే.

ధృతరాష్ట్రుడు & సోనియా ... తమ సంతతి మీద విపరీత ప్రేమాభిమానాలతో, గుడ్డివారిగా మిగిలిపోయారు.

చివరిగా.......

కృష్ణుడు & అబ్దుల్ కలాం .... వీళ్లంటే అందరికీ ఆదరాభిమానాలే. ఆరాధ్య దైవాలే.

కానీ వీరు చెప్పిన నీతులూ ప్రవచనాలు ... ఎవరూ పాటించరు.

# అకస్మాత్తుగా బరువు పెరుగుతున్నారా?

చాలామంది ఉన్నట్టుండి ఒక్కసారిగా బరువు పెరిగిపోతూ ఉంటారు. బరువు తగ్గడానికి .రకరకాల ప్రయత్నాలు చేస్తూ, నానా తిప్పలు పడుతున్నప్పటికీ బరువు తగ్గకపోగా, మరింత బరువు పెరగడం చాలామందిని ఆందోళనకు గురిచేస్తుంది. సన్నగా కావాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఒత్తిడికి గురవుతున్న వారు కూడా ఆకస్మాత్తుగా బరువు పెరుగుతూ మరింత టెన్షన్ తెచ్చి పెట్టుకుంటున్నారు.



**అకస్మాత్తుగా బరువు పెరగటానికి కారణాలివే**

శరీరంలో హార్మోన్ల స్థాయిలలో వచ్చే మార్పుల కారణంగా మన శరీరంలో జీవక్రియల పనితీరు నెమ్మదించడం వలన బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నప్పుడు శరీరంలో కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మన బరువును అమాంతం పెంచేస్తుంది. కొంతమంది రుతుక్రమం సమయంలో బరువు పెరుగుతారు. ఈస్ట్రోజన్ ప్రొజెస్టిరాన్ హార్మోన్స్ స్థాయిలలో ఈ సమయంలో సంభవించే మార్పుల వలన బరువులో మార్పు వస్తుంది.

**ఈ మందులతోనూ బరువు పెరుగుతారు** కొంతమంది విపరీతమైన స్ట్రెస్ తో ఒత్తిడిని తగ్గించే మందులను వాడుతూ ఉంటారు. మరికొందరు గర్భనిరోధకమాత్రలను వాడుతూ ఉంటారు. వీటి వలన కూడా బరువు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే అనవసరంగా ఎక్కువ అనవసరమైన మందులను వాడడం మానుకోవాలి. అంతేకాదు కొంతమందిలో థైరాయిడ్ సమస్య వల్ల కూడా శరీరం బరువు విపరీతంగా పెరుగుతుంది. ఆరోగ్య వ్యవస్థ సక్రమంగా ఉండాలంటే థైరాయిడ్ గ్రంధి పనితీరు సరిగా ఉండాలి.

**ఈ కారణాలతోనూ బరువు పెరిగే ప్రమాదం** థైరాయిడ్ గ్రంధి పనితీరులో ఏమాత్రం హెచ్చుతగ్గులు వచ్చినా శారీరక బరువు విపరీతంగా పెరుగుతుంది. ఇక కొంతమంది కొన్నిసార్లు ఎలాంటి ఆకలి లేకపోయినా కంటికి కనిపించిన, మనసుకు నచ్చిన ప్రతి ఒకటి తినేస్తూ ఉంటారు. అవసరానికి మించి జంక్ ఫుడ్స్ తినే వారిలోనూ, స్ట్రీట్ ఫుడ్ తరచూ తినేవాళ్లలోనూ బరువు సమస్య వస్తుంది. కొందరు ఆహారం రుచిగా ఉండాలని ఆకర్షణీయంగా కనిపించాలని రకరకాల రంగులను కలుపుతుంటారు.

**నిద్రలేమి సమస్యతోనూ బరువు పెరిగే ప్రమాదం**

దీంతో కూడా బరువు పెరిగే అవకాశం ఉంది. కొంతమంది సరిగ్గా నిద్రపోరు. నిద్రలేమి సమస్యతో చాలామంది మానసిక స్థితి దెబ్బతింటుంది. ఎక్కువ నిద్రపోని వారిలో దాని ప్రభావం ఆహారంపైన పడుతుంది. వారి ఆకలి ఊహించని విధంగా పెరుగుతుంది. దీంతో వారు అతిగా తినే అవకాశం ఉంటుంది. ఫలితంగా ఇది బరువును బాగా పెంచుతుంది. సడన్ గా బరువు పెరిగితే ఎందుకో గుర్తించటం ముఖ్యం కాబట్టి నిద్రలేమి సమస్య కూడా బరువు పెరగడానికి కారణం కావచ్చు. అయితే పైన పేర్కొన్న సమస్యలలో ఏ సమస్య మీ బరువు పెరగడానికి కారణం అవుతుందో గుర్తించి, వాటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే బరువును అదుపులో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

# రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గించే సూపర్ సింపుల్ టిప్స్

ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక వ్యాధిగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్ బారినపడి ఇబ్బంది పడుతున్న వారు లెక్కకు మిక్కిలి ఉన్నారు. డయాబెటిస్ ని నిర్లక్ష్యం చేస్తే అది మన శరీరంలోని ప్రధాన అవయవాల పైన పడుతుందని చెబుతారు. శరీరంలోని మూత్రపిండాలు, కళ్ళు, కాలేయం వంటి ప్రధాన అవయవాలు డయాబెటిస్ కారణంగా దెబ్బతింటాయని ఇవి ఆరోగ్యంగా ఉండాలంటే మన డయాబెటిస్ ఎప్పుడు కంట్రోల్ లోనే ఉండాలని చెబుతారు.




**రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గించే రెమిడీస్**

రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటే అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుందని రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్లో ఉంచుకుంటే మనం డయాబెటిస్ ని కంట్రోల్ లో ఉంచుకున్నట్టేనని చెబుతున్నారు. అయితే డయాబెటిస్ ను, రక్తంలో షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ చేసుకోవడానికి బోలెడన్ని నేచురల్ రెమిడీస్ కూడా ఉన్నాయని చెబుతున్నారు మరి వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం.

**షుగర్ ఎక్కువగా ఉంటే ఇవి తినండి**

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం పైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారంలో కివి, అవకాడో, జామపండు, బొప్పాయి వంటి పండ్లను చేర్చుకోవాలి. వీటివల్ల మధుమేహం కంట్రోల్లో ఉంటుంది. శరీరంలోని రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ఉన్నప్పుడు ఆహారంలో గ్రీన్ వెజిటేబుల్స్ ను, సలాడ్స్ ను ఎక్కువగా చేర్చుకోవాలి. వీటిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ కంట్రోల్ లో ఉండటమే కాకుండా జీర్ణక్రియ కూడా మెరుగు పడుతుంది.

**ఆహారం, వ్యాయామం రెండిటిపై శ్రద్ధ అవసరం**

అంతే కాదు బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉండాలనుకునవారు ఆహారంలో చదుగా ఉన్న పదార్థాలను భాగంగా చేసుకోవాలని ముఖ్యంగా కాకరకాయ, మెంతులను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిదని చెబుతున్నారు. డ్రై ఫ్రూట్స్ లో ముఖ్యంగా బాదంపప్పు, వాల్ నట్ లను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక ఆహారం మాత్రమే కాకుండా శారీరక శ్రమ పైన కూడా శ్రద్ధ పెట్టాలని ప్రతిరోజు 45 నిమిషాల పాటు కచ్చితంగా నడవాలని సూచిస్తున్నారు.

**ఇలా చేస్తే డయాబెటిస్ కు చెక్**

శారీరక వ్యాయామం లేకపోతే కూడా బ్లడ్ షుగర్ విపరీతంగా పెరుగుతుందని, శారీరక వ్యాయామంతో బ్లడ్ షుగర్ కంట్రోల్ అవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకుంటే అది మనకు అన్ని విధాలుగా డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవడానికి ఉపయోగపడుతుందని, డయాబెటిస్ కంట్రోల్ చేసుకోవడానికి ఎటువంటి ఆహారాలు తింటే మంచిదో తెలుసుకొని అలాంటి వాటినే తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవాలని చెబుతున్నారు. ముందు ఈ జాగ్రత్తలు తీసుకుంటే ఖచ్చితంగా డయాబెటిస్ కి చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

# ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగితే మీ శరీరంలో కలిగే మార్పులు

**1. యాంటీఆక్సిడెంట్ల సమృద్ధి** దానిమ్మ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ముఖ్యంగా ప్యూనికాలజిన్స్ అనే రసాయనాలు. ఇవి శరీరంలో ఉండే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేసి, కణజాలాలను రక్షిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో, చర్మం కాంతివంతంగా ఉండడంలో సహాయపడతాయి.

**2. గుండె ఆరోగ్యం** దానిమ్మ జ్యూస్ గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం. ఇందులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాలను శుభ్రం చేయడం ద్వారా రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఇది అధిక రక్తపోటు (బీపీ) నియంత్రణకు సహాయపడుతుంది. గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడంలో, ముఖ్యంగా అథిరోస్క్లెరోసిస్ (రక్తనాళాలు కట్టిపోవడం) వంటి పరిస్థితులను నివారించడంలో దానిమ్మ జ్యూస్ ఉపయోగపడుతుంది.

**3. రక్తపోటు నియంత్రణ** దానిమ్మ జ్యూస్‌లో ఉండే పొటాషియం, మరియు ఇతర పోషకాలు రక్తపోటును సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల రక్తనాళాల కట్టిపోవడాన్ని నివారించి, రక్తప్రసరణ సరిగ్గా జరిగేలా చేస్తుంది.

**4. ప్రతిరక్షణ వ్యవస్థ మెరుగుదల** దానిమ్మలో విటమిన్C అధికంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లు, వ్యాధులను ఎదుర్కొనే శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా చలికాలంలో సాధారణంగా వచ్చే జలుబు, దగ్గు, మరియు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో ఇది దోహదపడుతుంది.



**5. చర్మ ఆరోగ్యం** దానిమ్మ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ C అధికంగా ఉండటం వలన చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. చర్మంపై ముడతలు, వృద్ధాప్య లక్షణాలు తగ్గి, చర్మం సాఫ్ట్‌గా, తడి ఉండేలా చేస్తుంది. దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల చర్మ కణాలు పునరుత్పత్తి అవుతాయి, చర్మం కొత్తగా కనిపిస్తుంది.

**6. అందమైన జుట్టు** దానిమ్మ జ్యూస్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు జుట్టు రాలిపోవడాన్ని తగ్గిస్తాయి. ఈ జ్యూస్‌లోని విటమిన్‌లు మరియు ఖనిజాలు జుట్టుకు అవసరమైన పోషకాలను అందిస్తాయి, జుట్టు బలంగా మరియు కాంతివంతంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

**7. విషకర్మ సమస్యలకు పరిష్కారం** దానిమ్మ జ్యూస్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటం వలన అస్తిమా, ఆర్థరైటిస్ వంటి విషకర్మ (ఇన్‌ఫ్లమేషన్) సమస్యలను తగ్గిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కీళ్ల నొప్పులు తగ్గి, కీళ్లలో మెరుగైన కదలిక ఉంటుంది.

**8. మధుమేహం నియంత్రణ** దానిమ్మ జ్యూస్ త్రాగడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి మంచిదే కాకుండా, రక్తంలో షుగర్ లెవెల్స్‌ని బాగా నియంత్రిస్తుంది. శరీరంలో ఇన్సులిన్ లెవెల్స్ సరిగ్గా ఉండటానికి ఈ జ్యూస్ తోడ్పడుతుంది.

**9. హృదయ సంబంధ వ్యాధుల నివారణ** దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్లు హృదయ సంబంధ వ్యాధులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రక్తనాళాలు కట్టిపోకుండా, హృదయ సంబంధ వ్యాధుల రిస్క్ తగ్గుతుందని పలు అధ్యయనాలు నిరూపించాయి.

**10. శక్తివంతమైన శరీరం** దానిమ్మ జ్యూస్ తాగడం శరీరానికి శక్తిని పెంచుతుంది. ఇది శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడం ద్వారా కండరాలకు కావాల్సిన ఆక్సిజన్ మరియు పోషకాలను అందిస్తుంది, ఫలితంగా దైనందిన పనులు శక్తివంతంగా చేయగలగడం జరుగుతుంది.

**11. పాచిక వ్యాధుల నివారణ** దానిమ్మ జ్యూస్ యాంటీ-బ్యాక్టీరియల్ మరియు యాంటీ-వైరల్ లక్షణాలు కలిగి ఉంటుంది. దీనివల్ల శరీరంలో పాచికలు, బ్యాక్టీరియా, మరియు వైరస్‌లను ఎదుర్కొనడంలో శక్తివంతంగా ఉంటుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ప్రతి రోజూ దానిమ్మ జ్యూస్ తాగడం శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇది రక్తపోటు, గుండె, చర్మం, జుట్టు, మరియు శరీరంలోని వివిధ వ్యవస్థల పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, జ్యూస్‌ని పరిమిత మోతాదులో తీసుకోవడం అవసరం, అధిక మోతాదులో తీసుకుంటే చక్కెర మోతాదులు పెరిగే అవకాశం ఉంటుంది.

# ఈ స్తోత్రాన్ని ఎవరు చదువుతారో వారికి పితరుల అనుగ్రహం లభిస్తుంది.

బృహద్ధర్మపురాణంలో బ్రహ్మదేవుడు చేసిన పితృస్తుతి. ఈ స్తోత్రాన్ని శ్రాద్ధ దినములందే కాక ప్రతిరోజూ ఎవరు చదువుతారో వారికి ఈతిబాధలు ఉండవు. ఎవరైనా వారి పితరుల విషయంలో తప్పుచేసి ఉంటే పశ్చాత్తాపంతో ఈ స్తోత్రము చదివితే ప్రాయశ్చిత్తం కలుగుతుంది. అంతేకాక వారు చదివినవారిని అనుగ్రహిస్తారు. దీనిని ఎవరైతే వారి పుట్టిన రోజునాడు తండ్రికి నమస్కరించి వారి వద్ద చదువుతారో వారికి పితరుల అనుగ్రహం లభిస్తుంది.

## బ్రహ్మఉవాచ:

**1. నమో పిత్రే జన్మదాత్రే సర్వదేవమయాయ చటీ**
**సుఖదాయ ప్రసన్నాయ సుప్రీతాయ మహాత్మనే**

ఎవరివలన ఈ జన్మవచ్చినదో, ఎవరు సకల దేవతా స్వరూపులో, ఎవరి ఆశీస్సులవల్ల సుఖములు కలుగునో అట్టి మహాత్ములైన పితరులకు నమస్కారములు.

**2. సర్వ యజ్ఞ స్వరూపాయ స్వర్గాయ పరమేష్ఠినే!**
**సర్వతీర్థావలోకాయ కరుణాసాగారాయ చ!!**

సకల యజ్ఞస్వరూపులై స్వర్గంలో ఉండే దేవతలతో సమానమైనవారు సకల పుణ్యతీర్థములకు ఆలవాలమైన కరుణా సముద్రులైన పితరులకు నమస్కారములు.

**3. నమో సదా అశుతోషాయ శివరూపాయ తే నమః!**
**సదాపరాధక్షమినే సుఖాయ సుఖదాయ చ!!**

సులభంగా సంతోషించి వెంటనే అనుగ్రహించేవారైన శివ రూపులకు నమస్కారము, ఆచరించే తప్పులను ఎల్లవేళలా క్షమిస్తూ సంతోషమూర్తులై సుఖములను కలుగజేసే పితరులకు నమస్కారములు.

**4. దుర్లభం మానుషమిదం యేనలబ్ధం మాయా వపుః!**
**సంభావనీయం ధర్మార్థే తస్మై పిత్రే నమోనమః!!**

ధర్మాలు ఆచరించడానికి అవకాశమున్న దుర్లభమైన ఈ మానవ శరీరం ఎవరి వలన లభించినదో ఆ పితృదేవతలకు నమస్కారములు.

**5. తీర్థ స్నాన తపో హెూమ జపాదీన్ యస్య దర్శనం!**
**మహా గురోశ్చ గురవే తస్మై పిత్రే నమోనమః!!**

ఎవరిని చూసినంతనే అనేక తీర్థస్నానములు, తపస్సులు, హెూమాలు, జపములు చేసిన ఫలితం కలుగునో మహా గురువులకు కూడా గురువులైన పితృదేవతలకు నమస్కారములు.

**6. యస్య ప్రణామస్తవనాత్ కోటిశః పితృతర్పణం!**
**అశ్వమేధ శతైః తుల్యం తస్మై పిత్రే నమోనమః!!**

ఎవరిని నమస్కరించినా, తర్పణాదులు చేసినా అవి వందల కొలది అశ్వమేధ యాగములతో సమానమో అటువంటి పితరు లకు నమస్కారములు.

**ఫలశ్రుతి:**

ఇదం స్తోత్రం పితృః పుణ్యం యః పఠేత్ ప్రయతో నరః ప్రత్యహం ప్రాతురుత్థాయ పితృశ్రాద్ధదినోపి చ స్వజన్మదినమే సాక్షాత్ పితురలే స్థితోపినా న తస్య దుర్లభం కించిత్ సర్వజ్ఞత్వాది వాంఛితం నానాపకర్మకృత్వాపి యఃస్తౌతి పితరం సుతః సర్వవం ప్రవిధ్యమైన ప్రాయశ్నితం సుఖీభవేత్ పితృగీతికలైన్నిత్యం సర్వకర్మాణ్య ధార్హతి.

# గ్రీన్ టీ తాగటం మంచిదే కానీ వీళ్ళకు మాత్రం?!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ప్రస్తుతం చాలామంది ఆరోగ్యం పైన దృష్టి సారిస్తున్నారు. ఫిట్ గా ఉండడం కోసం, బరువు తగ్గడం కోసం పాలతో చేసిన టీ ని తాగడానికి బదులు గ్రీన్ టీ ని అలవాటు చేసుకుంటున్నారు. గ్రీన్ టీ తో ఆరోగ్యం ఉంటుందని నమ్ముతున్నారు. వాస్తవానికి గ్రీన్ టీ తో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ గ్రీన్ టీని కూడా ఎక్కువగా తాగడం మంచిది కాదని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గ్రీన్ టీ తో ఆరోగ్యం**

ముఖ్యంగా కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు గ్రీన్ టీ తాగడం మంచిది కాదని చెబుతున్నారు. గ్రీన్ టీ తాగితే బరువు తగ్గుతుందని చాలామంది భావిస్తున్నారు. అందుకే వారు ఈజీగా బరువు తగ్గడానికి గ్రీన్ టీ ని అద్భుతమైన పానీయంగా పరిగణించి నిత్యం సేవిస్తున్నారు. బయట మార్కెట్ లో గ్రీన్ టీ విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి.

**గ్రీన్ టీ ఎక్కువ తాగితే ఈ ప్రమాదం**

గ్రీన్ టీ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటుందని, ఇది శరీరంలోని బ్యాడ్ కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుందని భావిస్తున్నారు. అయితే ఎన్నో మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని గ్రీన్ టీ ని విపరీతంగా తాగితే దానివల్ల కాలేయ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు.

**వీరు గ్రీన్ టీ తాగటం హానికరం**

గ్రీన్ టీ లో ఉండే కాటెచిన్స్ ముఖ్యంగా ఎపిగల్లో కాటెచిన్ గాలెట్ మన కాలేయాన్ని ప్రభావితం చేస్తుందని హెచ్చరిస్తున్నారు. కాలేయ సంబంధిత వ్యాధులు ఉన్నవారికి గ్రీన్ టీ తాగటం చాలా హానికరమని, వీరు పొరపాటున కూడా దీనిని తాగకూడదని చెబుతున్నారు. అయితే శరీరంలో ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారు గ్రీన్ టీ ని తాగాలి అనుకుంటే వైద్యుడిని సంప్రదించిన



తర్వాతనే తాగాలని చెప్తున్నారు.

**బరువు తగ్గాలని గ్రీన్ టీ ఎక్కువ తాగితే అనర్థం**

లేదంటే అది ఆరోగ్యం పైన చెడు ప్రభావాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. ఇక బరువు తగ్గడానికి గ్రీన్ టీ తాగేవారు అతిగా తాగితే అనర్థం జరుగుతుందని, బరువు తగ్గడం కోసం రోజుకు రెండు కప్పుల గ్రీన్ టీ మాత్రమే తాగాలని చెప్తున్నారు. బరువును కూడా నిదానంగానే తగ్గాలని చెబుతున్నారు .ఇంతకంటే ఎక్కువ కప్పులు గ్రీన్ టీ తాగితే కొత్త సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

**ఏదైనా మితంగానే**

ముఖ్యంగా ఆరోగ్యం కోసం చేసే డైట్ అయినా, తీసుకునే పానీయాలైనా, చేసే వ్యాయామమైనా పరిమితికి మించి చేస్తే కచ్చితంగా దాని దుష్ప్రభావాలు మన శరీరం పైన ఉంటాయని జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. మంచి చేసేదైనా మితంగానే తీసుకోవాలని అంటున్నారు.

# ఈ ఆహారాలతో మీ జుట్టు ఊడిపోతుంది

మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి పౌష్టికాహారాన్ని తినాలి. మనమే కాదు మన జుట్టు ఆరోగ్యంగా ఉండాలన్నా కూడా మనం తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విపరీతంగా ఒత్తిడితో ఉన్నవారు, సరైన పోషకాహారం తీసుకొని వారు జుట్టు రాలిపోయే సమస్యను



సహజంగా ఎదుర్కొంటూ ఉంటారు.ఎక్కువగా జుట్టు రాలిపోతుందని రకరకాల నూనెలు మనం ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి పౌష్టికాహారాన్ని తినాలి. మనమే కాదు మన జుట్టు ఆరోగ్యంగా ఉండాలన్నా కూడా మనం తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విపరీతంగా ఒత్తిడితో ఉన్నవారు, సరైన పోషకాహారం తీసుకొని వారు జుట్టు రాలిపోయే సమస్యను సహజంగా ఎదుర్కొంటూ ఉంటారు.

ఎక్కువగా జుట్టు రాలిపోతుందని రకరకాల నూనెలుతెచ్చి జుట్టు ఊడకుండా ఉండేందుకు నానా పాట్లు పడతారు. అయితే కొన్ని రకాల ఆహారాలు తీసుకుంటే జుట్టు ఊడిపోతుందని వైద్యులు చెబుతున్నారు. జుట్టు ఊడకుండా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవడం ఎంత అవసరమో, అదే విధంగా కొన్ని రకాల ఆహారాలు తీసుకోకుండా ఉండడం అంతే అవసరమని చెబుతున్నారు వైద్యులు.

చాలామంది తెలియక తినే ఈ ఆహారాలు మీ జుట్టును ఊడిపోయేలా చేస్తున్నాయని చెబుతున్నారు. ఏది పడితే అది తింటే జుట్టు ఊదిపోతుందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కేకులు, పాస్తా, పిజ్జాలలో ఉండే రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్ తో జుట్టు వేగంగా రాలిపోతుందని చెబుతున్నారు. అంతేకాదు బాదంపప్పు వంటి డ్రై ఫ్రూట్స్ ని ఎక్కువగా తింటే కూడా వాటిలో ఉండే సెలీనియం కారణంగా కూడా జుట్టు ఎక్కువగా రాలిపోతుందని అంటున్నారు.

**ఇవి తాగితే జుట్టు రాలిపోతుంది**

కాబట్టి డ్రై ఫ్రూట్స్ ను కూడా తగిన మోతాదులోనే తీసుకోవాలని సూచిస్తున్నారు. చాలామంది లిక్కర్ తాగుతూ ఉంటారు లిక్కర్ సేవించడం కూడా జుట్టు రాలిపోవడానికి జుట్టు సమస్యలకు కారణం అవుతుందని వారికి తెలియదు మద్యపానం చేసేవారిలో జుట్టు డిహైడ్రేట్ అవుతుంది. జుట్టు డిహైడ్రేట్ అయిపోతే అది వేగంగా రాలిపోతుంది. అంతేకాదు షుగర్ ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకునే వారిలోనూ జుట్టు రాలిపోయే సమస్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.

ఇవి షుగర్ ఎక్కువగా ఉన్న ఆహారాలు, లో ప్రొటీన్ డైట్ తీసుకుంటే కష్టం

చాలామంది డోనట్స్, కెచప్ వంటి వాటిని విపరీతంగా తీసుకుంటూ ఉంటారు. వీటిల్లో ఉండే షుగర్ కారణంగా బ్లడ్ సర్క్యులేషన్ తగ్గిపోతుంది. న్యూట్రియంట్స్ జుట్టు వరకు వెళ్ళవు. ఫలితంగా జుట్టు రాలిపోతుంది. ఇక శరీరానికి ప్రొటీన్ చాలా అవసరం. కొంతమంది లో ప్రొటీన్ డైట్ ను తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారిలో కూడా జుట్టు రాలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**కూల్ డ్రింక్స్ తోనూ జుట్టుకు సమస్యలు** ఇక చాలామంది కూల్ డ్రింక్స్ ను తరచూ తాగుతూ ఉంటారు .కూల్ డ్రింక్స్ మాత్రమే కాదు ఇతర కార్బోనేటెడ్ డ్రింక్స్ ను కూడా తాగుతూ ఉంటారు. ఇలా తాగటం కూడా జుట్టు ఊడిపోవడానికి ఒక కారణంగా చెబుతున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో వీటిని తీసుకోకుండా ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు జుట్టు ఆరోగ్యంగా ఉంటుందని చెబుతున్నారు.

## స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డు రోడ్లను క్లీన్ చేసి యూనియన్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది పరిశుభ్రత చర్యలు చేపట్టారు. లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ సమైక్యత కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఎన్టీఆర్ మార్కెట్ యార్డు పరిసరాల్లోని రోడ్లను శుభ్రపరచడంతో పాటు చెత్తను తొలగించే కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీ ప్రతిష్టను వైసిపి పాలకమండలి భ్రష్టు పట్టించింది



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మంచి ప్రభుత్వం కార్యక్రమం పై 80 వ వార్డులో ముత్రాసు కాలనీలో బీసీ నాయకులు దూలం ప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పై ఇంటింటికి కరపత్రం అంటించి, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకు వివరిస్తూ పర్యటన చేశామని ప్రసాదు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను వైసీపీ పాలక మండలి భ్రష్టు పెట్టించారని భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, అవినీతికి పాల్పడి, స్వామి వారి డబ్బు దోచుకుని భక్తులకు తీరని నష్టం చేకూర్చారని, జగన్ రెడ్డి నిర్ణయాల వల్ల పాలకమండలి అనుసరించిందని, వీటిపై విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రసాద్ కోరారు. వందరోజుల పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారని తిరుమల లడ్డుపై ప్రజల్లో తీవ్ర ఆందోళనలో ఉందని జగన్ రెడ్డి పై మండిపడుతున్నారని ఈ సందర్భంగా ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరాల శ్రీనివాసరావు ఎన్నింటి చిట్టిబాబు సనికంటి పవన్ కుమార్ ఎన్నింటి మోహన్ మైపాల గోపి అంగులూరి కౌశిక్ వీఆర్వో అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

